క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన

చింతూరు: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మంగళవారం చింతూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి సోమవారం తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10.30లకు లచ్చిగూడెం, 11.30లకు సరివెల, మధ్యాహ్నం 12.30కు వేకవారిగూడెం, 2.30కు కల్లేరు, సాయంత్రం 4 గంటలకు కుయిగూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొవాలని ఆయన కోరారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన నేడు

కొయ్యూరు: పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై మంగళవారం కొయ్యూరు బాలుర ఆశ్రమ పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశామని ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కు చెందిన యోగా ఉపాధ్యాయుడు జేవీ గిరిబాబు సోమవారం తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా ఈటీవీ 2018 పాడుతా తీయగా విన్నర్, మాటీవీ–2021 ఫైనలిస్టు చిరంజీవి ధీరజ్‌తో కలిసి పాడుదాం వందేమాతరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పదో తరగతి తరువాత ఉపాధి, ఉన్నత చదువులపై అవగాహన కార్యక్రమం ఉంటుందని, విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



మాట్లాడుతున్న నవయువ సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాషా

గంగవరం: మండలంలోని కొండమొదలు ఆర్ అండ్‌ఆర్ పెద్దకాలనీ (నేలదోనెలపాడు) గ్రామంలో అల్లూరి జిల్లా యువజన సంఘం నాయకుడు కుండ్ల నాగిరెడ్డి అధ్యక్షతన భగత్‌సింగ్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నవయువ సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాషా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భగత్‌సింగ్ త్యాగం చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విశ్వతేజ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. రామిరెడ్డి, బుల్లబ్బాయి పాల్గొన్నారు.

నాటు తుపాకీలు అప్పగింత



పెదబయలు స్టేషన్‌లో ఎస్‌ఐ మనోజ్‌కుమార్‌కు నాటు తుపాకులను అప్పగించిన గిరిజనులు

పెదబయలు: స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం మూడు నాటు తుపాకులను స్వచ్ఛందంగా తీసుకొచ్చి అప్పగించారని ఎస్‌ఐ పులి మనోజ్‌కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా ఆదేశాల మేరకు మండలంలో అన్ని పంచాయతీల్లో అవగాహన కల్పించినట్టు చెప్పారు. ఈ మేరకు మండలంలోని గలగండ పంచాయతీ కూతంగిపుట్టు గ్రామానికి చెందిన పాంగి లవకుశ, కిల్లో గోపాల్, కొర్రా బిస్నాద్ ముగ్గురు తమ వద్ద ఉన్న నాటు తుపాకులను పోలీసుస్టేషన్‌కు వచ్చి స్వచ్ఛందంగా అందజేశారన్నారు. ఎవరి వద్దనైనా నాటు తుపాకులు ఉంటే స్వచ్ఛందంగా తీసుకొచ్చి పోలీసుస్టేషన్‌లో అందజేయాలని కోరారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ



వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

వై.రామవరం: ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీలను విస్తృతంగా చేస్తున్నారు. ఎస్‌ఐ ఎం.సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో సోమవారం వాహనాల తనిఖీ చేశారు. వారపు సంతకు రాకపోకలు సాగించే వాహనాలను తనిఖీ చేసి రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు పరిశీలించారు. వాహన పత్రాలు సక్రమంగా లేని వారిపై కేసులు నమోదు చేశారు. అలాగే ప్రధాన రహదారిలోని తూములు, అనుమానస్పద ప్రదేశాల్లోను తనిఖీ చేశారు. అపరిచితులు, అనుమానస్పద వ్యక్తులపై నిఘా విధించారు. ఏఎస్‌ఐ కె.రాంబాబు, సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ డి–42 బెటాలియన్ పోలీసులున్నారు.

అభివృద్ధి పరుగులు



అధ్వానంగా ఉన్న చెరుకుమడత-కంటిపురం రోడ్డు (నాడు)



తారు వేసేందుకు సిద్ధంగా ఉన్న చెరుకుమడత- కంటిపురం రోడ్డు (నేడు)

- చెరుకుమడత– కంటిపురం రోడ్డుకు మోక్షం
- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో తారురోడ్డు పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు



పూర్తయిన గంగవరం గ్రామం రహదారి

అనంతగిరి: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనలతో నిలిచిపోయిన పనులు.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో పూర్తి కావడంతో గిరిజనులు ఆనందానికి అవధుల్లేకుండాపోయింది. మండలంలోని పెదబిడ్డ పంచాయతీ నిమ్మలపాడు రోడ్డు జంక్షన్ నుంచి చెరుకుమడత, కంటిపురం మీదుగా పెదబిడ్డ వరకు గత 15 ఏళ్ల క్రితం తారురోడ్డు నిర్మాణం జరిగింది. అయితే నిర్వహణ లేకపోవడంతో పాటుగా చాలు ఏళ్లు కావడంతో వర్షాలకు పూర్తిగా తారురోడ్డు కొట్టుకుపోయి అస్తవ్యస్తంగా మారింది. దీంతో పెదబిడ్డ, గుమ్మ పంచాయతీలు గిరిజనులు రాకపోకలకు నరకయాతను అనుభవించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నాబార్డు నిధులతో ఎన్నికలకు ఆరునెలల ముందు హడావిడిగా శంకుస్థాపనలు చేశారు. అయితే ప్రభుత్వం మారడంతో రహదారి పనులు ప్రారంభం కాకముందే నిలిచిపోయింది. దీంతో గిరిజనులు కష్టాలు మళ్లీ మొదటికి వచ్చాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలకు రహదారుల నిర్మాణం జరుగుతోంది. కోట్లాది రూపాయలతో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోంది. దీంతో అన్ని ప్రాంతాలకు రహదారితో పాటు రవాణా సౌకర్యం కలుగుతుంది.

శివారు గ్రామాలకూ తారురోడ్లు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రహదారికి మోక్షం కలిగింది. నిమ్మలపాడు రోడ్డు జంక్షన్ నుంచి చెరుకుమడత మీదుగా కంటిపురం వరకు సుమారు 2.4 కిలో మీటర్లకు గాను, జాతీయ ఉపాధిహామీ పథకంలో సుమారు 1.95కోట్లతో తారురోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కలగానే మిలిగిపోతుందేమో అనుకున్న గిరిజనులు సమస్య పరిష్కారం కావడంతో గిరిజనులకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.50 లక్షలతో తారురోడ్డు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే..గంగవరం గ్రామ రహదారి మోక్షం కలిగింది. తుమ్మవలస నుంచి గంగవరం గ్రామానికి జాతీయ ఉపాధి హామీ పథకంలోని సుమారు రూ.50లక్షతో 1.26 కిలో మీటర్లు తారురోడ్డు నిర్మాణానికి కృషి చేసింది. గ్రామానికి వెళ్లే రహదారి మోక్షం కలగడంతో గిరిజనులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

> **టీడీపీ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనలతోనే సరి**
>
> గత ప్రభుత్వంలోని చెరుకుమడ నుంచి కంటిపురం వరకు రోడ్డు నిర్మాణం చేపడతామని, శంకుస్థాపన సరిపెట్టారు. జగనన్న ప్రభుత్వంలోని తారురోడ్డు వేసేందుకు పనులు చేపట్టారు. శివారు గ్రామాలకు రవాణా సౌకర్యం కలగనుంది.
>
> – రేగబోయిన స్వామి, మాజీ సర్పంచ్, పెదబిడ్డ

గ్రామాల్లో సందడిగా హోలీ



రాజవొమ్మంగిలో చిన్నారుల సందడి



గంగవరంలో హోలీ ఆడుతున్న చిన్నారులు

రాజవొమ్మంగి/గంగవరం: జిల్లా వ్యాప్తంగా సోమవారం హోలీ పండుగను పిల్లలు పెద్దలు సందడిగా జరుపుకొన్నారు. ఉదయమే రోడ్లపైకి వచ్చిన పిల్లలు రంగులు, రంగునీళ్లు ఒకరిపై ఒకరు జల్లుకొంటూ కేరింతలు కొడుతు గడిపారు. వసంత మాసంలో పౌర్ణమి రోజు ఈ పండుగను జరుపుకోవడం హిందూ సంప్రదాయంగా వస్తోంది. సాయంకాలం కూడా హోలి వేడుకలను జరుపుకొన్నారు. రాజవొమ్మంగిలో నివసిస్తున్న రాజస్థానీ కుటుంబాల వారు హోలీ ఘనంగా జరుపుకున్నారు. గంగవరం మండలంలో ప్రజలు యువకులు, చిన్నారులు హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు. యువకులు, చిన్నారులు ఒకరిపై మరొకరు రంగులు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. వివిధ గ్రామాల్లో ఉత్సాహంగా హోలీ చేసుకున్నారు.

నేడు ఎమ్మెల్సీ అనంతబాబు పర్యటన

దేవీపట్నం: మండలంలోని డీఎన్ పాలెం, పాముగండి, వీరమన్నపాలెం, చొప్పకొండ పంచాయతీల్లో మంగళవారం ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని అడ్డతీగల సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వర రావు సోమవారం తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారథులు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న రామకృష్ణ తదితరులు

కూనవరం: మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ గ్రౌండ్స్‌లో ఫర్ ద పీపుల్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ టోర్నీ ప్రారంభమైంది. సింజంటా కంపెనీ కూనవరం ఏరియా ఆర్గనైజర్ యాలం రామకృష్ణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సున్నం వెంకటేశ్వరరావులు రిబ్బన్ కత్తిరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆటల పోటీల్లో ప్రతి ఒక్కరూ ఆసక్తి కనబర్చాలన్నారు. కూనవరం, వీఆర్ పురం, చింతూరు, ఎటపాక, వెలేరుపాడు మండలాల నుంచి సుమారు 55 జట్లు టోర్నీలో పేర్లు నమోద చేసుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మహేంద్ర, సాయి, లక్ష్మణ్, ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పూనెం కిరణ్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులే పిల్లలకు ఆదర్శం కావాలి



మాట్లాడుతున్న సీఐ రమేష్

ముంచంగిపుట్టు: తల్లిదండ్రుల వ్యవహారం, ప్రవర్తన పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతుందని,పిల్లలకు తల్లిదండ్రులే ఆదర్శం కావాలని జి.మాడుగుల సీఐ ఎస్.రమేష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో స్థానిక బస్సు షెల్టర్ వద్ద గుమిగూడి ఉన్న కొంతమంది పిల్లలను పెట్రోలింగ్ చేస్తున్న సీఐ రమేష్, పోలీసులు గుర్తించారు.దీంతో పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులను పోలీసు స్టేషన్‌కు రప్పించి. పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పరిస్థితుల దృష్ట్యా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. భవిష్యత్తు తరాలకు అందించాల్సిన నైతిక విలువలు, కుటుంబ బాంధవ్యాలను పిల్లలకు తెలియజేయాలని సూచించారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాలకు వ్యసనపరులుగా మారుతున్నారని, దీన్ని విడనాడాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై బాధ్యతగా మెలగాలని సీఐ రమేష్ అన్నారు. తల్లిదండ్రులను కౌన్సెలింగ్ చేసి వారి పిల్లలను విడిచిపెట్టారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

- జోరందుకున్న ఎన్నికల ప్రచారాలు
- మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమానికి తరలివస్తున్న పార్టీ శ్రేణులు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై గ్రామస్తులకు అవగాహన



దారకొండ, సీలేరు పంచాయతీల్లోని గ్రామస్తులతో పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరాజు, నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాంత్, వెంకటలక్ష్మి



వాలసీలోని ప్రచారం చేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు రేగబోయిన స్వామి, నేతలు



జాకరవలసలో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మల్లేశ్వరరావు

గూడెంకొత్తవీధి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించుకుని జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామని పార్టీ పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. ఆయన సోమవారం పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు కాకర్ల శ్రీకాంత్, పీలా వెంకటలక్ష్మిలతో కలసి గూడెంకొత్తవీధి మండలం దారకొండ, సీలేరు పంచాయతీల్లోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. చింతపల్లి క్యాంప్, పార్వతినగర్, దుర్గావీధి, దుప్పులవాడ, పేట్రాయి, పెదగంగవరం, కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, స్థానికులతో మాట్లాడి కష్ట, సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న రాజ్యంలో సంక్షేమ పథకాలు అన్నీ సక్రమంగా అందుతున్నాయని, శివారు ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు పార్లమెంటరీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని గ్రామస్తులకు నాయకులు అభ్యర్థించారు. ఎంపీపీ బోయినకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, ఎంపీటీసీ సాంబమూర్తి, సర్పంచ్ దుర్గో రాజు, రాములమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, బీసీ సెల్ అధ్యక్షుడు బుజ్జి, పీఏసీఎస్ అధ్యక్షుడు అరుణ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ(అరకులోయటౌన్): రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు పిలుపు నిచ్చారు. మండలంలోని కొర్రాయి పంచాయతీ కేంద్రంతో పాటు జాకరవలస గ్రామంలో మేము సిద్ధం–మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు చటారి జానకమ్మ, ఎంపీపీ బాక ఈశ్వరి మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో గిరిజనుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతీ ఒక్కరూ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు అయిన గుమ్మ తనూజరాణి, రేగం మత్స్యలింగంలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేస్తే మరింత సంక్షేమం, రెట్టింపు అభివృద్ధి జరుగుతుందన్నారు. వైస్ ఎంపీపీలు ఆనందరావు, పంచాడి లలిత, ఎంపీటీసీ విజయ, సర్పంచ్ సుబ్బారావు, నాయకులు పాపారావు, హరి, గణపతి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని వాలసీ పంచాయతీ పలు గ్రామాల్లో మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి తెలిపారు. మాజీ జెడ్పీటీసీ దూరు గంగన్నదొర, సర్పంచ్‌లు సెంబీ సన్యాసిరావు, జన్ని సన్యాసిరావు, ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి గంగరాజు, జేసీఎస్ కన్వీనర్ నవీన్, ప్రధాన కార్యదర్శులు శెట్టి లక్ష్మణరావు, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా ఉంటా



మద్దిపుట్టులో మృతుడు లచ్చన్న కుటుంబాన్ని పరామర్శిస్తున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం

హుకుంపేట: గిరిజనుల కష్టానష్టాల్లో తోడుగా ఉంటూ ఆపదలో అందరికి అండగా ఉంటానని అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం అన్నారు. ఆయన మండలంలోని భీమవరం పంచాయతీ మద్దిపుట్టులో స్థానిక నాయకులతో కలిసి సోమవారం పర్యటించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై పాడేరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన వనగారు లచ్చన్న స్వగ్రామానికి చేరుకుని కుటుంబానికి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరికి ఆదుకుంటు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జగనన్న పాలనలో ఇప్పటివరకు ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చిన ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామని పిలుపునిచ్చారు. సర్పంచ్ నైని సన్నిబాబు, నాయకుడు సూర్యం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి సహకరించండి



మాజీ మంత్రి బాలరాజుకు శాలువకప్పి సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ అభ్యర్థిని డాక్టర్ తనూజరాణి

జి.మాడుగుల: సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోని తీసుకురావటానికి పార్టీ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థుల విజయానికి సహకరించాలని మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజుని వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ అభ్యర్థిని డాక్టర్ గుమ్మా తనూజరాణి కోరారు. జి.మాడుగులలో మాజీ మంత్రి బాలరాజుని సోమవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి ఆమె సన్మానించారు. ఆమె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అరుకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల విజయానికి తమ వంతు సహకారం అందించాలని ఆమె అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రచారం సాగించి పార్టీ అభివృద్ధితోపాటు పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలని ఆమె కోరారు. ఈ ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా అధికారంలోని తీసుకురావటానికి శక్తివంచన లేకుండా శ్రమించాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిర్చారు. పార్టీ యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్, మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకటగంగరాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ట



ఓగిపాలెంలో పునఃప్రతిష్ఠించిన శివ పార్వతులు, నందీశ్వరుని విగ్రహాలు

రాజవొమ్మంగి: మండలంలోని ఓగిపాలెంలో కొండ గుహలో గల శివాలయాన్ని పునర్నిర్మించారు. ఇక్కడ గల పురాతన విగ్రహాలను తొలగించి తిరిగి కొత్తగా శివపార్వతుల విగ్రహాలను వేదమంత్రాలతో సోమవారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. వెంకటేష్, రాజులమ్మ, రాజుబాబు, సోములమ్మ, చంద్రమ్మ, లక్ష్మి, సతీష్‌లు కార్యక్రమాలను పర్యవేక్షించారు. జిల్లాలోని కొయ్యూరు మండలం కునుకూరు గ్రామానికి చెందిన గిరిజనులు సోమవారం జడ్డంగి, దూసరపాము, రాజవొమ్మంగి తదితర గ్రామాల మీదుగా ఊరేగారు. డప్పు వాయిద్యాలతో భక్తి గీతాలు ఆలపిస్తు, భజనలు చేస్తు తమ గ్రామంలో సీతారామాలయం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

వివిధ ఆలయాల్లో ఎమ్మెల్యే పాల్గుణ, ఎంపీ అభ్యర్థిల పూజలు



సంగమేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అమ్మవారికి పూజలు చేస్తున్న అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, నేతలు

సాక్షి,పాడేరు: సంగోడి గ్రామంలో దేవదాయశాఖ నిధులతో నూతనంగా నిర్మించిన సిద్ధి సంగమేశ్వర స్వామి ఆలయం సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్వామి వారిని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సందర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

మోదమ్మకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి పూజలు

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం పాడేరులోని మోదకొండమ్మతల్లిని వైఎస్సార్‌సీపీ అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ గుమ్మా తనూజరాణి, వైఎస్సార్‌సీపీ నేత చెట్టి వినయ్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. మోదమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులంతా తనూజ రాణి, వినయ్‌లను దుశ్శాలువాలతో సన్మానించి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

మోదమ్మ ఉత్సవాలకు నూతన కమిటీ



నూతన కమిటీ సభ్యులు

హుకుంపేట: గిరిజనుల ఆరాధ్యదైవం మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను మే 26,27,28 తేదీల్లో నిర్వహించేందుకు గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, వర్తక సంఘం నాయకులతో కలిసి తేదీలు ఖరారు చేసినట్టు సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ చెప్పారు. ఈ మేరకు మండల కేంద్రాంలోని మోదకొండమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో స్థానిక వర్తక సంఘం, గ్రామ పెద్దలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఉత్సవ కమిటీని సభ్యులను ఎన్నుకున్నారు. ఉత్సవాలకు గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, ఎంపీటీసీ కొమ్మ రమ, ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా పాంగి అనిల్, ఉపాధ్యక్షుడిగా కొర్ర నాగబాబు, ప్రధాన కార్యదర్శులుగా బొడ్డేటి శివ, నానాజీ, కోశాధికారిగా కడిమిశెట్టి ప్రసాద్, సహాయ కోశాధికారిగా గోవింద్, సభ్యులను ఎన్నుకున్నారు.

30న రన్ ఫర్ జీసస్ ర్యాలీ



రన్‌ఫర్ జీసస్ బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న పాస్టర్లు

అరకులోయటౌన్: ఈనెల 30వ తేదిన అరకులోయలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించనున్నట్టు రెవరెండ్ బి.ఈ. సంజీవ్ కుమార్ తెలిపారు. సోమవారం అరకులోయలో ర్యాలీకి సంబంధించిన బ్యానర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్‌ఫ్రైడే, ఈస్టర్‌లను పురస్కరించుకొనిర్యాలీ నిర్వహిస్తామన్నారు. అరకులోయలోని ఎన్టీఆర్ గార్డెన్ నుంచి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మీదుగా క్రైస్ట్ చర్చ్ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. క్రైస్తవ సోదరులంతా పాల్గొని ర్యాలీ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవరెండ్ ప్రభుదాస్, రెవరెండ్ ఎలీషా, రెవరెండ్ కె.ఎస్.బాబూరావు, రెవరెండ్ శ్యాంసన్, రెవరెండ్ డానియల మోడీ, రెవరెండ్ జి. ప్రసాదరావు, శ్యాముల్, సద్రక్ పాల్గొన్నారు.